# పోలియో రహిత సమాజమే లక్ష్యం.

## సత్యనారాయణపురంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



చర్ల, జూన్ 28: పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చర్ల మండల వ్యాప్యంగా పోలియో కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సత్యనారాయణపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ మురళి (ఐఏఎస్), గ్రామ సర్పంచ్ గౌతమి, తహసీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తహసీల్దార్, సర్పంచ్ వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ (హెచ్ ఇ ఓ) బాబురావు, హెల్త్ సూపర్వైజర్ తిరుపతమ్మ, ఫార్మసిస్ట్ శ్రీదేవి, ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ శాంతి, ఆశా కార్యకర్త ఎస్. అనూషతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేశారు.

# ఘనంగా పీవీ నరసింహారావు 105వ జన్మదిన వేడుకలు



చర్ల, జూన్ 28: (వుదయం ప్రతినిధి) భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, తెలంగాణ గర్వకారణం పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండెపూడి భాస్కర్ రావు, లంక రాజు, సత్తిబాబు, వాసు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1921 జూన్ 28న జన్మించిన పీవీ నరసింహారావు భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా సేవలందించి, దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి గట్టెక్కించిన దార్శనిక నాయకుడిగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో భారత అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేశారని కొనియాడారు. బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, సాహితీవేత్త, నిరాడంబర ప్రజానాయకుడైన పీవీ నరసింహారావు తెలంగాణ ముద్దుబిడ్డగా దేశవ్యాప్తంగా చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని తెలిపారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు, శివ, సత్తిబాబు, రెడ్డి, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల సహకారంతో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియ విజయవంతం చేయాలి



మధిర జూన్ 28, వుదయం ప్రతినిధి: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని సంబంధిత డివిజన్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ కోనాధని కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాకోన ధని కుమార్ మాట్లాడుతూ,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి అర్హులైన ఓటరికి ఎంతో ముఖ్యమని, ఎవరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి,నిర్ణీత గడువులోపు ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేసి ప్రతి ఓటు హక్కును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ గౌస్య బేగం,బీఎల్ఏ షేక్ జహంగీర్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుండెమెడ బాలాజీ, బాహాటం శ్రీనివాసరాజు, నల్లమోతుల శ్రీను,బొడ్డు నాగేశ్వర్రావు,సతీష్,సిద్ధంశెట్టి సందీప్,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. కోనా దని కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్



మధిర,జూన్,28, వుదయం ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ 15వ మరియు 18వ డివిజన్‌లలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు,మున్సిపాలిటీ కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి, భాను ప్రసాద్, సిద్ధంశెట్టి సందీప్, నకిరికంటి శ్రీనివాసరాజు,బొడ్డు నాగేశ్వరరావు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి మాడి పాపారావు సంతాప సభలో పాల్గొన్న

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్



దమ్మపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి ): హాస్టల్ ఆశ్రమ పాఠశాలల దినసరి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి జీతాలు పెంచాలని అనునిత్యం పోరాడిన వ్యక్తి అమరజీవి మాడి పాపారావు అని హాస్టల్ ఆశ్రమం పాఠశాలల డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బైట నాగేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం మాడి పాపారావు సంతాప సభ స్థానిక ఎస్టీ బాయ్స్ హాస్టల్లో పొత్తుల శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడి పాపారావు డైలీ వేజ్ వర్కర్ గా పనిచేస్తూనే సాటి కార్మికుల సమస్యలను చూసి చలించిపోయి రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ కార్మికులను ఐక్యపరిచి కార్మికుల సమస్యలు ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించి అనేక విజయాలు సాధించి పెట్టారని అన్నారు. మాడి బాబురావు అకాల మరణం తన కుటుంబానికి కాక రాష్ట్రవ్యాప్తంగా దినసరి కార్మికులకు తీరని లోటని ఆయన ఆశయాలను తీసుకొని హాస్టల్ ఆశ్రమ పాఠశాలల కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఆశ్రమ పాఠశాలల దినసరి కార్మికుల సంఘం నాయకులు ఉమా, అప్పారావు, పాపారావు, వెంకటేశ్వరావు, ఆదిలక్ష్మి, నాగమణి, వెంకట్, బాబురావు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ ఆసుపత్రిలో పల్స్ పోలియో ప్రారంభించిన డీఎంహెచ్వో వెంకటరమణ

## పోలియో రహిత జిల్లాకు సహకరించండి - చైర్‌పర్సన్ నివేదిత,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి



సూర్యాపేట, జూన్ 28: వుదయం ప్రతినిధి జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని.. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి' అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాతా శిశు విభాగంలో వారు పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జన్మించిన శిశువులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో వెంకటరమణ మాట్లాడుతూ.. 'పోలియో రహిత నిర్మాణం చేయడంలో ప్రజలు సహకరించాలి. జిల్లా వ్యాప్తంగా ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. కాబట్టి ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ కోటి రత్నం, జిల్లా గణాంక అధికారి బాసిత్, డాక్టర్ వాసవి, మేనేజర్ నవకాంత్, లతీఫ్, ఉపేందర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో మంత్రి తుమ్మల పర్యటన



ఖమ్మం వుదయం బ్యూరో జూన్ 28 ఈ రైతు ఆశీర్వాద సభకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో హాజరవుతున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ ఏర్పాట్లు ను క్షుణంగా పరిశీలిస్తున్నారు దాంతోపాటు రానున్న ఈ రెండు మూడు రోజుల్లో వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ తెలపటంతో ఈ ఆశీర్వాద సభకు వచ్చే రైతులుకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పార్కింగ్ ఇతర సౌకర్యాలపై మంత్రి తుమ్మల అధికారులు నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ ఆశీర్వాద సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల తో పాటు వైరా అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు రామ్మూర్తి నాయక్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తో పాటు రాష్ట్ర ఉమ్మడి ఖమ్మం కాంగ్రెస్ నాయకులు తో పాటు ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'

- ఈనెల 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'
- రైతులకు సంకెళ్లు వేసిన నాటి పాలకులా నేడు ముసలి కన్నీరు కార్చేది?
- భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం
- ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం వుదయం బ్యూరో జూన్ 28 చింతకాని : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. - వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి పైసలు... అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. కేవలం కొనడమే కాకుండా, కొన్న



రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు. - రైతు ద్రోహులే నేడు కపట ప్రేమికులు! గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదనే తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరు. నాడు రైతులను విస్మరించి, హింసించిన వాళ్లే.. నేడు ముసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.

- ఇందిరమ్మ రాజ్యంలో రికార్డు స్థాయి ప్రగతి ఈ ప్రభుత్వం పేద ప్రజలందరికీ అండగా ఉండే ఇందిరమ్మ రాజ్యమని సభ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 72,000 ఉద్యోగాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరిన్ని వేలాది నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సాగుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని, రూరల్ ప్రాంతాలకు 2.5 లక్షలు, అర్బన్ కు లక్ష ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని, రహదారుల అభివృద్ధి కోసం రూ. 22,000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం విశేషమని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, తోట దేవీ ప్రసన్న, వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్,

# పోలియో చుక్కలు కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి జూన్ 28 ( వుదయం ప్రతినిధి )- సత్తుపల్లి పట్టణం - ప్రభుత్వ ఆసుపత్రి లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఆదివారం పోలియో చుక్కలు కార్యక్రమం ను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వేశారు. ఈ సందర్భంగా పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేపించాలి అని తల్లి తండ్రులకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కోరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగళి సామెలు,సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరడెంట్ సురేష్ నాయక్, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, ఆషా వర్కర్స్,ప్రజలు, చిన్నారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మంత్రి శ్రీ కేదార్ కశ్యప్



భద్రాచలం వుదయం ప్రతినిధి దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్న దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మంత్రి శ్రీ కేదార్ కశ్యప్ భక్తిశ్రద్ధలతో సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ, రవాణా శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సహకార శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలందరి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, దేశాభివృద్ధి కోసం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి విచ్చేసిన మంత్రి శ్రీ కేదార్ కశ్యప్‌కు దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతించి గర్భాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రం, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు భద్రాచలం క్షేత్ర విశిష్టత, భక్త రామదాసు చరిత్ర, శ్రీ సీతారామ కళ్యాణం వైభవం, ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి మంత్రికి వివరించారు. భద్రాచలం ఆలయం సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచి కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి

# పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సర్పంచ్ రమాదేవి

చండూరు, జూన్ 28 (వుదయం): చండూరు మండలం ఇడికుడ గ్రామంలో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఆదివారం అత్యంత విజయవంతంగా ముగిసింది. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాల్వాయి రమ శ్రవణ్ కుమార్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామంలోని అర్హులైన ప్రతి పిల్లాడికి చుక్కల మందు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరుకొండ శేఖర్, జెట్టి యాదయ్య, ఎండీ సత్తార్, పులిజాల రవీందర్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. గ్రామంలో వంద శాతం వ్యాక్సినేషన్ లక్ష్యంగా ఆశా

# చండూరులో ఘనంగా పోలియో చుక్కల పంపిణీ



చండూరు , జూన్ 28 (వుదయం): చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఐదేళ్లలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. వార్డులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, చిన్న పిల్లలకు చుక్కల మందు వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వార్డులో ఐదేళ్లలోపు ఉన్న ప్రతి పిల్లాడికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పిల్లల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని గుర్తు చేస్తూ ఆమె వార్డులోని ప్రతి ఇంటికి స్వయంగా తిరిగి, పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, కో–ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మోగుదాల సత్తెమ్మ, నాయకులు ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ మాస రాజు, ఏఎన్ఎం సౌజన్య, ఆశా వర్కర్ జ్యోతి, చేనగాని కిరణ్, మోబిన్ పాషా, ఫిరోజ్, రఫీ, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రూ.13,006.27 కోట్ల హెచ్ఏఎం రోడ్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



కనగల్, నల్గొండ నల్గొండ జిల్లా కనగల్ మండలంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ.13,006.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హెచ్ఏఎం రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ– –దేవరకొండ రహదారిపై మార్కెట్ యార్డ్ సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ, పటిష్టీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. కనగల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, శాసన మండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టు రాష్ట్ర రవాణా మౌలిక సదుపాయాల బలోపేతంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# ఆదర్శ నేత అనుముల పూరి బిక్షం...

**సిపిఎం వాణిజ్య భవన్ శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ**



సూర్యాపేట జూన్ 28 వుదయం ప్రతినిధి ఆదర్శ నేత మాజీ కౌన్సిలర్ అనుముల పూరి బిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం వాణిజ్య భవన్ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ వాణిజ్య భవన్ శాఖ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ లో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అనుములపురి భిక్షం 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుములపురి భిక్షం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన ప్రజానాయకుడని కొనియాడారు. కార్మికులు, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని, సూర్యాపేట పట్టణ అభివృద్ధికి తెలిపారు. సాదాసీదా జీవనం, నిబద్ధత, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై, వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు అబ్బ గాని బిక్షం, చిత్రం భద్రమ్మ,అనుముల పూరి వెంకమ్మ, వెంకటేశ్వర్లు, త్రివేణి పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు!



భద్రాచలం, జూన్ 28 ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి జీవితాన్ని అంగవైకల్యం నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిదేనని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (ఏపీఓ) జనరల్ డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్య భద్రతకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని ఆయన సూచించారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని సెయింట్ పాల్ హైస్కూల్లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో అనేది వైరస్ ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి అని, ఒకసారి సోకితే జీవితాంతం అంగవైకల్యానికి దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు. అయితే చిన్నారులకు సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. భారతదేశం పోలియో నిర్మూలనలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ఆ విజయాన్ని శాశ్వతంగా కొనసాగించాలంటే ప్రతి జాతీయ పోలియో కార్యక్రమంలో అన్ని పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. గతంలో పోలియో చుక్కలు వేసినా, ప్రతి విడతలో మళ్లీ వేయించడం అత్యంత అవసరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. పోలియో నిర్మూలనలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఆరోగ్యవంతమైన బాల్యం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, వాటి వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. అపోహలను నమ్మకుండా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రత్యేక పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే బూత్‌కు రాలేని చిన్నారుల కోసం ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, పాయం శ్రీనివాస్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి... పోలియో రహిత భారత నిర్మాణంలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి" అని పిలుపునిచ్చారు.

# ఎన్ఎన్ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ అవార్డుల ప్రదానం



నల్గొండ పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఎన్ఎన్ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ పద్మశాలి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 17 మంది విద్యార్థులను రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, షీల్డ్, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు జిల్లాకు గర్వకారణమని అన్నారు. తనను ఆహ్వానించి విద్యార్థులను సన్మానించే అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. ట్రస్ట్ అధ్యక్షుడు సిరిపోతు వెంకటపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిరిపోతు శ్రీరాములు మాట్లాడుతూ, గత అనేక సంవత్సరాలుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు ఎంబీబీఎస్, ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, సమాజ సేవలో వెంకటపతి ట్రస్ట్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ట్రస్ట్ సహాయంతో అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, పద్మశాలి సమాజం ట్రస్ట్‌కు రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిరియాల యాదగిరి, పోశం రఘుపతి, మిర్యాల సోమయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ జేసీ సత్యనారాయణ, సిరిపోతు లక్ష్మీరాధాకృష్ణ, సిరిపోతు అనురాధ, నగేష్, సాయి ప్రణవ్, మాధురి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన సందర్భంగా సీపీఎం నాయకుల అరెస్టులు ఖండన



నల్గొండ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి. నర్సిరెడ్డి ఖండించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్ నుంచి సుభాష్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అధికారంలోకి వస్తే ముందస్తు అరెస్టులు ఉండవని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయడానికి సమయం కోరిన నాయకులను గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల ? ఇది ప్రజాపాలన కాదని, నిర్బంధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ముందస్తుగా అరెస్టు చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, వి. మధుసూదన్‌రెడ్డి, ఔట్ రవీందర్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో అరెస్టు చేసిన వారందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేసి, ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల పద్మ, గాధ నరసింహ, భీమగాని గణేష్, బొల్లు రవీంద్ర కుమార్, సల్వాజు సైదాచారి, గౌరీదేవి మధు, గంజి రాజేష్, తెలకపల్లి శ్రీనివాస్, శివ, సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి -- పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి



భద్రాచలం, 28 జూన్ 2026 (ఉదయం ప్రతినిధి): భారతదేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా కొనసాగించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమం ఆదివారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఐదేళ్లలోపు చిన్నారులకు ఉచితంగా పోలియో చుక్కలు వేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాల నుండి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తుల చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు సులభంగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునే విధంగా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బంది సహాయాన్ని అందుబాటులో ఉంచారు. భద్రాచలంలో ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ, దర్శనానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తుల పిల్లలకు పీ. సింధు మరియు ఎం. నవ్య ఎంతో శ్రద్ధగా, జాగ్రత్తగా పోలియో చుక్కలు వేశారు. ప్రతి చిన్నారిని ఆప్యాయంగా పలకరిస్తూ, భయపడకుండా పోలియో చుక్కలు అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి దామోదర్ గారు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఆయనతో పాటు దేవస్థానం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, గతంలో ఎన్నిసార్లు చుక్కలు వేసినా ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ వేయించడం ద్వారా పోలియో వైరస్ వ్యాప్తిని పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. "ప్రతి చిన్నారికి రెండు చుక్కలు -- పోలియోకు శాశ్వతంగా చెక్" అనే నినాదంతో ప్రతి తల్లిదండ్రి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.



# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 29 (వుదయం ప్రతినిధి)సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పరుగుల రాణి ఉమకు ఆర్థిక సాయం

**అక్షర ఫౌండేషన్, ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ?20,000/– చెక్కు అందజేత**



సూర్యాపేట జూన్ 28: వుదయం ప్రతినిధి ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంలో అక్షర ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు ప్రశంసించారు. సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన మరిపల్లి ఉమ పరుగు పందెంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం, అంతర్జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించిన సందర్భంగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సంకినేని కృష్ణారావు గారి సహకారంతో ఆదివారం సంస్థ కార్యాలయంలో ?20,000/– చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఉమను ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మాతృభూమికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్‌కు చెందిన, మట్టిలో మాణిక్యమైన ఉమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించిన లివ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరావులిను అభినందించారు. త్వరలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు వైకుంఠ ధామ వాహనాలు అందజేయనున్నట్లు సంకినేని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అక్షర అధ్యక్షులు ఉప్పు నాగయ్య, రిటైర్డ్ పీడీ హనుమంతరావు, సొల్లేటి ఉపేంద్రాచారి, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, పాల్వాయి వెంకన్న, జటంగి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు బీఆర్ఎస్ నేతల నివాళి



నల్గొండ భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఆదివారం నల్గొండలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన మహనీయుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. ప్రస్తుతం దేశం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా పయనించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలే బాటలు వేసాయని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడం బాధాకరమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాత్రమే ఆయనకు నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏ.వి.ఎల్. నర్సింహారావు, కె. రవీందర్‌రావు, చకిలం వేణుగోపాల్‌రావు, సంధ్యారాణి, గొంతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ అవగాహన నిర్వహించిన అధికారులు



పినపాక (జూన్ :28 వుదయం ప్రతినిధి ) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీల గ్రామపంచాయతీ పరిధిలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, బి ఎల్ ఓ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటును సంరక్షించుకోవడం బాధ్యతగా భావించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు సరిచూసుకుని, అవసరమైతే కొత్తగా నమోదు చేసుకోవడం, మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, బీఎల్‌వోలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..?

### విశాల్ మార్ట్ వద్ద పార్కింగ్ సమస్యపై ప్రజల ఆందోళన



కోదాడ జూన్ 28(వుదయం) కోదాడ: పట్టణంలోని విశాల్ మార్ట్ వద్ద సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులపై వెంటనే చలానాలు విధించే పోలీసులు, ఇలాంటి ప్రాంతాల్లో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా మాల్ యాజమాన్యం తగిన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## పరకాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.



పరకాల, జూన్ 28: (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేయించి, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య అధికారులు, ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులకు సూచించారు. పట్టణంలోని పోలియో బూత్‌లతో పాటు ఇంటింటికీ వెళ్లి మిగిలిన చిన్నారులకు కూడా పోలియో చుక్కలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## 48వ డివిజన్‌లో విజయవంతంగా పల్స్ పోలియో



కాజీపేట్, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాజీపేట్ దర్గా పరిధిలోని 48వ డివిజన్ బస్తీ దవాఖానలో చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు విజయవంతంగా వేశారు. అంగన్వాడి టీచర్లు ఇంటింటికీ అవగాహన కల్పిస్తూ చిన్నారులను కేంద్రానికి తీసుకువచ్చి పోలియో డ్రాప్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రజిత, వాణి, మధుబాయితో పాటు మున్సిపల్ సిబ్బంది పద్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు సూచించారు.

## స్నేహపూర్వక పరుగు పందెంలో యువత 5 కి.మీ. స్నేహపూర్వక పరుగు పందెం జెండా ఊపి ప్రారంభించిన పర్వతగిరి ఎస్ఐ.బి. ప్రవీణ్ కుమార్

### యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుంటారు.

### దేశభక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుంటారు

పర్వతగిరి , జూన్28 ( వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా కల్లెడలోని ఆర్డీఎఫ్--వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వామి వివేకానంద రన్--కల్లెడ" (రన్ ఫర్ నేషనల్ -- విలేజ్ ఎడిషన్ ) పేరుతో 5 కిలోమీటర్ల స్నేహపూర్వక పరుగు పందెం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పరుగు పందేన్ని ప్రారంభించారు. ఈ పరుగు కల్లెడలోని కళాశాల నుంచి ప్రారంభమై పర్వతగిరిలోని పర్వతాల శివాలయం వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ. బి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని



అలవర్చుకోవడంతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని అన్నారు. పరుగు పందెంలో పాల్గొన్న మొదటి పది మంది బాలురు, బాలికలను ఎస్సై అభినందించి ప్రోత్సహించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 220 మంది విద్యార్థులు, యువత, క్రీడాకారులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ప్రతి నెల మూడో ఆదివారం నిర్వహించే ఈ స్నేహపూర్వక పరుగు పందెంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ హెడ్ రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు,ఏఓ సతీష్,అధ్యాపకులు జయశంకర్,మహేశ్వర్,సంతోష్,సైదులు,దంజ్య,గుంషావళి,ప్రవీణ్ శ్రీలత, ధనలక్ష్మి,తిరుమల,పిడి రాజు,రమేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు పిల్లలందరికీ చుక్కలు వేయడమే లక్ష్యం

### -- మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రకళ

భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తయారు చేయడంలో అందరూ బాధ్యత వహించాలని, ములుగు మున్సిపల్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ తెలిపారు. ములుగు పురపాలక సంఘం కార్యాలయంలో " పల్స్- పోలియో కార్యక్రమాన్ని'' ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ , యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ,మహిళా సంఘాలు, వీరితోపాటు స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 22,572 ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని , 312 బూతుల ద్వారా 15 మొబైల్ టీం లో 10 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేశామని వారందరికీ ఈరోజు బూతుల వద్ద పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తామని, సోమ మంగళవారం రోజులలో వైద్య ఆరోగ్యశాఖ టీములుగా ఏర్పడి ఇంటింటి సందర్శన కావించి



మిస్సయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు పర్యవేక్షిస్తున్నారని ,ఉదయము 7 గంటల నుండి సాయంత్రము 6 గంటల వరకు బూతులు పనిచేస్తాయని వివరించారు. ములుగు జిల్లాలో 35 హై రిస్క్ ప్రాంతాలను గుర్తించామని మొబైల్ టీం ల ద్వారా అక్కడి పిల్లలు కూడా పోలియో వ్యాక్సిన్ ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ సుధీర్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఆసియా , జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ నాగ అనేష్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ములుగు పురపాలక సంఘం కమిషన్ కమిషనర్ సంపత్ రెడ్డి, మాస్ మీడియా అధికారి సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ నందకిషోర్, ఆరోగ్య కార్యకర్తలు రవి దేవమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలు.

### పోలియో చుక్కల వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ రమేష్.

ఖానాపురం, జూన్ 28 (వుదయం ప్రతినిధి): నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని అటహాసంగా ప్రారంభించారు. సర్పంచ్ స్వయంగా పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ



పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని మండల ప్రజలకు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాగం సునీత, అంగన్వాడీ టీచర్, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత గ్రామంగా అలియాబాద్.

పరకాల జూన్ 28 (వుదయం ప్రతినిధి): ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి అలియాబాద్‌ను పోలియో రహిత గ్రామపంచాయతీగా నిలబెట్టాలని గ్రామ సర్పంచ్ శాతరాసి సనత్‌కుమార్ పటేల్ అన్నారు. ఆదివారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలంటే పోలియో నివారణ కార్యక్రమానికి ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు.కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, ఆశా కార్యకర్త లలిత, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు చుక్కలు వేసిన వైద్య సిబ్బంది

?హనుమకొండ టౌన్, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్ సమీపంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏఎన్ఎమ్ సువర్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్థానిక చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చిన్నారి మానస్ విక్రాంత్‌కు వైద్య సిబ్బంది స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ?అనంతరం ఏఎన్ఎమ్ సువర్ణ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కల్పించారు. పోలియో రహిత



సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ?"ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఉండేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక చర్యలు చేపట్టాం. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రజలందరూ సహకరించి ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బంది కోరారు.

## వడ్లకొండ , అన్నారం , ఏనుగల్లులో పల్స్ పోలియో కార్యక్రమాన్నిప్రారంభించిన గ్రామ సర్పంచులు

పర్వతగిరి , జూన్ 28 ( వుదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లో గ్రామపంచాయతీలలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులు గా గ్రామ సర్పంచులు వడ్లకొండ లో డెక్క సునీత - కుమార్ , అన్నారం లో గాడి పెల్లి మహేందర్ , ఏనుగల్లు లో తొర్రి పద్మ - కుమార్ లు వైద్య సిబ్బంది , ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ తో కలిసి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ను ప్రారంభించారు. వడ్లకొండ సర్పంచ్ డెక్క సునీత - కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో ఏ ఒక్క చిన్న పిల్లలు 0.00 నుండి 5 సంవత్సరం లోపు అందరికి తల్లిదండ్రులు తప్పకుండ పోలియో చుక్కలు వెహించాలని అన్నారు.



అన్నారం సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ మాట్లాడుతూ.... పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు భవిష్యత్తులో జీవితాంతం రక్షణ కవచముల నిలుస్తుందని చిన్నారులు ఆరోగ్యవంతమైన జీవితం గడిపి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఏనుగల్లు సర్పంచ్ తొర్రి పద్మ - కుమార్ చిన్నారికి పోలియో చుక్కలు కార్యక్రమానికి ముందు గ్రామంలో విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండలో ఏ ఎన్ ఏం సుమలత , ఆశ వర్కర్స్ వి. లక్ష్మి ,వి. స్వప్న అంగన్వాడీ టీచర్ కే. లక్ష్మి. అన్నారంలో ఏ ఎన్ ఏం ఆశకుమారి , ఆశ వర్కర్స్ సుజాత , విమల , అంగన్వాడీ టీచర్స్ ధనలక్ష్మి , సునీత ఏనుగల్లు లో ఆయా గ్రామాల ఏఎన్ఎం, ఆశ వర్కర్లు , గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీఎస్ పోలీసుల విస్తృత సోదాలు

### డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం

భూపాలపల్లి జూన్ 28(వుదయం విలేకరి) భూపాలపల్లి జిల్లా నార్కోటిక్స్ విభాగం పోలీసులు,సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ జాగిలంతో కలిసి ఆదివారం ఉదయం భూపాలపల్లి బస్టాండ్, బాంబులగడ్డ ప్రాంతంతో పాటు గంజాయి సేవించే అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు అదేవిధంగా గతంలో గంజాయి సేవిస్తూ లేదా అక్రమ రవాణా చేసన్తూ పట్టుబడిన వారి నివాసాల్లో, అనుమానితుల ఇళ్లలో కూడా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా



ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు నార్కోటిక్స్ జాగిలంతో కలిసి విస్తృతంగా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు భూపాలపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీస్ శాఖ లక్ష్యమని, మాదక ద్రవ్యాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు, నిల్వ ఉంచినట్లు లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే 100 లేదా 8712658111 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సోదాల్లో నార్కోటిక్స్ విభాగం ఆర్ఎస్ఐ రాజేష్, సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీనివాస్ మరియు డాగ్ హ్యాండ్లర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

భూపాలపల్లి జూన్ 28(వుదయం విలేకరి) భూపాలపల్లి సింగరేణి ఏరియా టీ బి జీ కె ఎస్ బ్రాంచ్ అధ్యక్షుడు బడితల సమ్మయ్య, హెర్నియా శస్త్రచికిత్స అనంతరం హన్మకొండలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించారు. అనంతరం మొగుళ్లపల్లి మండలం,కోరికిశాల గ్రామానికి చెందిన సురేందర్ కుమారుడు హరీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి, వారి కుటుంబ



సభ్యులకు ధైర్యం చెప్పారు.అదేక్రమంలో శాయంపేట మండలం, పెద్దకోడేపాక గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోగిల రవి తండ్రి కోగిల బాల సమ్మయ్య మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి, చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరభద్ర కులస్తుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి జూన్ 28(వుదయం విలేకరి) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఆర్ నగర్ వార్డులో ఆదివారం వీరభద్ర కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీరభద్ర కులస్తుల సంక్షేమం మరియు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కులస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్



నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామంలో మొలుగూరి నర్సయ్య కుమారుడి వివాహ విందుకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అలాగే చిట్యాల మండలంలోని దూతుపల్లి గ్రామంలో వనం భాస్కర్ కుమార్తె నూతన వస్త్ర,ఫలపుష్ప అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీరభద్ర కులస్తులు పాల్గొన్నారు

## 28 ఏళ్ల తర్వాత ఒక్కటైన 'శాయంపేట' పూర్వ విద్యార్థులు

**గురువులకు ఘన సన్మానం.! జ్ఞాపకాల పందిరిలో మురిసిన వైనం**



హనుమకొండ, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : దాదాపు ఇరవై ఎనిమిది ఏళ్ల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను, చదువు చెప్పిన గురువులను చూసి ఆ పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది.

?గురువందనం.. ఆశీర్వచనం ?ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ విద్యార్థులను చూసి గురువులు ఎంతగానో గర్వపడ్డారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. తమపై విద్యార్థులు చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

?పాత జ్ఞాపకాల పలకరింపులు, విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను, తరగతి గది అల్లరిని, స్కూల్ రోజుల్లోని మధుర స్మృతులను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

?సన్మానం పొందిన గురువులు: ?కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మామిడాల రాజేంద్రమ్, బండ రవీందర్, నరేంద్ర స్వామి, కిరణ్ కుమార్, జవహర్, రఘు చందర్ రావు, ఉప్పలయ్యలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ?హాజరైన పూర్వ విద్యార్థులు: ?ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు మామిండ్ల సురేష్, గుజ్జెటి దశరథం, పిండి సురేశ్, గోనె శ్యామ్, బి శ్రీధర్, ఆర్ ఉత్తం, వి దయాకర్, బి. రజిత, కె. రజిత, ఇందిర, వేద కుమారితో పాటు పలువురు సహచర విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతుభరోసా పథకం లబ్ధి పొందడానికి జూలై 5 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వుదయం జిల్లా ప్రతినిధి)

భూపాలపల్లి జిల్లాలోని కొత్త పట్టాదారులైన రైతులు రైతుభరోసా పథకం లబ్ధి పొందడానికి జూలై 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ఆదివారం తెలిపారు జూన్ 15, 2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు ఈ విడతలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. అర్హులైన రైతులు క్రింది పత్రాల జిరాక్స్ ప్రతులను తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి ( ఏ ఈ ఓ) జులై 5 గడువులోగా అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. భర్తీ చేసిన రైతుభరోసా దరఖాస్తు ఫారం ఆధార్ కార్డ్ జిరాక్స్

?కొత్త పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ?బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు. జూలై 30 నుంచి నిధుల విడుదల ?దరఖాస్తుల పరిశీలన అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం జూలై 30 నుంచి అర్హులైన రైతులకు రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన కొత్త రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులను నేరుగా మీ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారి కు మాత్రమే సమర్పించాలని, చివరి తేదీ జూలై 5 వరకు మాత్రమే ఉన్నట్లు ఆయన స్పష్టంచేశారు.

## ఆటో నుండి కిందపడి యువకుడు మృతి

**చికిత్స పొందుతూ 14 రోజుల తర్వాత మృతి**
**పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు**



పర్వతగిరి , జూన్ 28 ( వుదయం ప్రతినిధి ) : ఆటో నుండి కిందపడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువకుడు మరణించిన సంఘటన వర్ధన్నపేట చోటుచేసుకుంది. భవానికుంట తండా వాసి ఆంగోతు జాధ్య తండ్రి వాస్రం, 58, ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే నెలలో 14 తారీకు ఉదయం 9:30 గంటలకు కుటుంబ సభ్యులతో కలిసి అన్నారం షరీఫ్ వద్దకు కందూరుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా, సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో కొడుకు ఆంగోతు నరేష్, 30, ఆటోలో ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో నుండి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఎడమ చేయికి, తల వెనుక భాగంలో దెబ్బలు తగిలాయి. వెంటనే పేరికేడులోని వైద్యుడి వద్దకు, అక్కడి నుండి వర్ధన్నపేట లక్ష్మీ గణపతి ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని అమృత న్యూరో సర్జన్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 5:30 గంటలకు నరేష్ మరణించారు. ఈ మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన రైతు రుణ విమోచన మాజీ చైర్మన్.



పరకాల జూన్ 28 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా నడికూడ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ ఊర రవీందర్ సతీమణి నిర్మల, అలాగే బీఆర్ఎస్ నాయకుడు గోనెల శరత్ తల్లి కనుక లక్ష్మి మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రైతు రుణ విమోచన సంస్థ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళు లర్పించిన ఆయన, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. దివంగతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, మల్లారెడ్డి, రైతు నాయకులు వరికెల కిషన్ రావు, ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకేటి నగేష్, వాంకె రాజు, మోకిడి రాజు, కుడ్ల నారాయణ, దుశెట్టి రేవంత్, కోడాపాక ఐలయ్య గ్రామ సర్పంచ్ మల్లాల్ రావు తదితరులు పాల్గొని, మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## 2030 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**
**వరంగల్‌లో ఘనంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ**



గీసుగొండ, జూన్ 28 (వుదయం ప్రతినిధి): 2030 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, మేప్మా సంయుక్త ఆధ్వర్యంలో గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలో ఆదివారం 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ?హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి ఎమ్మెల్యే రేవూరి.. 15, 16, 17వ డివిజన్ల మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ?మహిళా డెయిరీ, సమాఖ్య భవనం, పరకాల మహిళా డెయిరీ ద్వారా మహిళలకు శాశ్వత ఆదాయ వనరులు కల్పిస్తామని, త్వరలోనే దీని ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళా సంఘాల ప్రత్యేక భవనం కోసం స్థల సేకరణ జరుగుతోందన్నారు. ?ఉపాధి అవకాశాలు, టెక్స్టైల్ రంగంలో నైపుణ్య శిక్షణ ద్వారా ఇప్పటికే 600 మంది మహిళలకు ఉపాధి కల్పించామని, మరో 1,400 మందికి ఉద్యోగాలిచ్చే ప్రక్రియ నడుస్తోందని.. భవిష్యత్తులో ఈ సంఖ్య 2,800కు చేరుతుందని పేర్కొన్నారు. ?సంక్షేమ పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. జీడబ్ల్యూఎంసీ పరిధిలో 2.38 లక్షల మంది అర్హులైన మహిళలకు పారదర్శకంగా చీరలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. ఈ చీరల పంపిణీ మహిళల పట్ల ప్రభుత్వ గౌరవానికి ప్రతీక అని, మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రాజేశ్వర్, డెప్యూటీ కమిషనర్ సమ్మయ్య, మెప్మా డీఆర్ఎం రేణుక, టీఎంసీ రమేష్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూలై 2 భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి. తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ నాయకులు డాక్టర్ అనిల్ కుమార్.



వరంగల్ జిల్లా నర్సంపేట వరంగల్ జిల్లా నర్సంపేటలో తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ నాయకులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కీలక ప్రకటన చేశారు. జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మలి దశ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం కమిటీల ఏర్పాటు వరకే పరిమితమయ్యాయని రంజిత్ విమర్శించారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మద్దికాయల రాంబాబు, మల్లేష్, రాము, అంజిరెడ్డి, రాజేష్, వంశీ, వినోద్, మహేందర్, వెంకట్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మార్వాడి యూనివర్సిటీ బెస్ట్ ఆప్షన్

**– మార్వాడి యూనివర్సిటీ తెలంగాణ రీజినల్ మేనేజర్ ఓం ప్రకాష్ మిశ్రా**



హనుమకొండ, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : విద్యార్థులకు మార్వాడి యూనివర్సిటీ బెస్ట్ ఆప్షన్ అని మార్వాడి యూనివర్సిటీ తెలంగాణ రీజినల్ మేనేజర్ ఓం ప్రకాష్ మిశ్రా అన్నారు. ఆదివారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో నిర్వహించిన స్పాట్ అడ్మిషన్స్ మేళాలో ఓం ప్రకాష్ మిశ్రా మాట్లాడుతూ డిప్లమా పాస్ అయిన విద్యార్థులకు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు మార్వాడి యూనివర్సిటీ అనేక కోర్సులను తీసుకొచ్చిందని అన్నారు. మార్వాడి యూనివర్సిటీ ఆధ్వర్యంలో మార్వాడి యూనివర్సిటీలో చేరేందుకు సందేహాలు ఉంటే పబ్లిక్ గార్డెన్ ఎదురుగా గల మయూరి ప్లాజాలో తమ కార్యాలయం ఉన్నది సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ మేనేజర్ బాలు, వరంగల్ మేనేజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి సంచారంతో మండల ప్రజలు భయాందోళనలు.

**చిరుత పులి పాదముద్రలను సేకరిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది.**
**చిరుత పులి ఆనమాలను సందర్శిస్తున్న సర్పంచ్ ఫారెస్ట్ సిబ్బంది యువకులు.**





ఖానాపురం, జూన్ 28 (వుదయం ప్రతినిధి): ఆదివారం ఉదయం నుంచి మండలంలోని పలు గ్రామాల్లో చిరుత పులి సంచరిస్తున్న వార్త దహనంలా వ్యాపించి మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత పులి మండల కేంద్రంలోని రాగంపేటకు వెళ్లే రహదారి విజయలక్ష్మి రైస్ మిల్లు వద్ద నుండి వెళ్తున్న క్రమంలో రైస్ మిల్లు వద్ద ఉన్న సీసీ కెమెరాలలో చిరుత పులి రోడ్డు క్రాస్ చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు కావడం ఇట్టి విషయం గ్రామ ప్రజలకు తెలవగానే వెంటనే గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ హటావున సంఘటన స్థలానికి చేరుకొని పారిస్ సిబ్బందికి సమాచారం అందించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న, నాగరాజు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామ సర్పంచ్ ఫారెస్ట్ అధికారులు యువకులు చిరుత పులి వెళ్లిన ఆనమాలను పాదముద్రలను సేకరించినట్లు సర్పంచ్ తెలిపారు. ఇట్టి విషయమై ఫారెస్ట్ బీట్ అధికారి మాట్లాడుతూ చిరుత పులి మండల కేంద్రం శివారులో సంచరిస్తున్న మాట వాస్తవం అని తెలుపుతూ, మండల కేంద్రం శివారు నుండి శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్ అటునుండి మనుబోతులగడ్డ శివారు నుండి బుధరావుపేట శివారు ధర్మరావుపేట బాల్ తండాకు వెళ్లినట్లు ఆనమాలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారి తెలుపుతూ, మండల ప్రజలతో పాటు ముఖ్యంగా అటవీ ప్రాంతం పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారి ప్రజలకు తెలిపారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మండల ప్రజలు భయాందోళన చెందకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, సాయంత్రం నుండి ఉదయం వరకు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ తెలుపుతూ చిరుత పులి కనపడగానే వెంటనే డైల్ 100కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్కు, ఫారెస్ట్ అధికారులకు స్థానిక సర్పంచ్ కి సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు యువకులకు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ వెంట యువకులు రాజు, గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## 28 ఏళ్ల తర్వాత ఒక్కటైన 'శాయంపేట' పూర్వ విద్యార్థులు

**గురువులకు ఘన సన్మానం.! జ్ఞాపకాల పందిరిలో మురిసిన వైనం**



హనుమకొండ, జూన్ 28 (వుదయం ప్రతినిధి) : దాదాపు ఇరవై ఎనిమిది ఏళ్ల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను, చదువు చెప్పిన గురువులను చూసి ఆ పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ?గురువందనం.. ఆశీర్వచనం ?ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ విద్యార్థులను చూసి గురువులు ఎంతగానో గర్వపడ్డారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. తమపై విద్యార్థులు చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ?పాత జ్ఞాపకాల పలకరింపులు, విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను, తరగతి గది అల్లరిని, స్కూల్ రోజుల్లోని మధుర స్మృతులను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ?సన్మానం పొందిన గురువులు: ?కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మామిడాల రాజేంద్రమ్, బండ రవీందర్, నరేంద్ర స్వామి, కిరణ్ కుమార్, జవహర్, రఘు చందర్ రావు, ఉప్పలయ్యలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ?హాజరైన పూర్వ విద్యార్థులు: ?ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు మామిండ్ల సురేష్, గుజ్జెటి దశరథం, పిండి సురేశ్, గోనె శ్యామ్, బి శ్రీధర్, ఆర్ ఉత్తం, వి దయాకర్, బి. రజిత, కె. రజిత, ఇందిర, వేద కుమారితో పాటు పలువురు సహచర విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం.

మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



నర్సంపేట జూన్ 28 వుదయం ప్రతినిధి. నర్సంపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారులు భవిష్యత్తులో పోలియో వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఆరోగ్యవంతమైన సమాజం, పోలియో రహిత దేశ నిర్మాణం కోసం ప్రతి తల్లిదండ్రి తమ బాధ్యతగా భావించి చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలి. చిన్నారుల నిండైన ఆరోగ్యకరమైన జీవితానికి ఇవి ఎంతో అవసరం" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీ వాణి, ఆశ వర్కర్ కోమలతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు.



నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 28. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 19, 20 వార్డుల పరిధిలోని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, శ్రీరామోజు రోజారాణి, డాక్టర్ శ్రావణ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశం నిర్మాణానికి 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకురావాలని కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు రాజమణి, రమ, అంగన్వాడీ టీచర్లు నల్ల భారతి, ఎం.డి. గౌసియా, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు అన్న నెహ్రూ స్ఫూర్తితో...

## ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) నేటి బాలలే రేపటి పౌరులు అన్న దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం మండల కేంద్రమైన మల్లాపూర్ తో పాటు వాల్గొండ పాతదామ్ రాజు పల్లి కొత్తదామ్ రాజు పల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసిన జువ్వాడి కృష్ణారావు అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లల వరకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య సర్పంచ్లు ఇల్లెందుల లింబాద్రి పథకాల కిరణ్ రొండ్ల రాజేశ్వరి రాజారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు నందు నర్సారెడ్డి ఉప సర్పంచ్ ఇప్పపెల్లి గణేష్ ఆయా గ్రామ పంచాయితీల పాలకవర్గ సభ్యులు యువజన సంఘాల సభ్యులు వార్డు సభ్యులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు మోహన్ రెడ్డి హనుమాన్ల రాజేందర్ హోటల్ రంజిత్ కొత్తూరి చిన్నరాజరెడ్డి పుంద్ర లక్ష్మారెడ్డి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం.

## బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు కథలాపూర్ మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సమావేశానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు బీఎల్ఏ లు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు 2002 కు ముందు ఓటు వేస్తే ఒక రకంగా ఓటు హక్కు లేకుంటే మరో రకంగా జాబితాను నింపాలని సూచించారు పేరులో అక్షర దోషాలు ఉంటే వాటిని సరిచుకొని బిఎల్ఓ లతో కలిసి ముందుకు పోవాలన్నారు ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓ ల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏ లు సమాచారం అందించాలన్నారు ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచిం
వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 54 వేల ఓట్లు అనమలిష్ జాబి
చేర్చడం జరిగిందన్నారు ఎన్నికల్లో తిరిగినట్లుగా మల్లి బిఎల్ఎ ఇంటింటికి
ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచిం
నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఇప్పటికే 89 శాతానికి పైగా
మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్
శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని తెలిపారు

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు

# బాధ్యతాయుతంగా పాల్గొనాలి...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్ (ఓటర్ల పరిశీలన) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి బాధ్యత వ్యవహరించి అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా కృషి చేయాలన్నారు కోరుట్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మల్లాపూర్ తో పాటు వాల్గొండ పాతదామ్ రాజు పల్లి కొత్తదామ్ రాజు పల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన సర్ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్మించిన సిసి రోడ్డు ను పరిశీలించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ సేల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి సర్పంచులు

పాతకాల కిరణ్ ఇల్లెందుల లింబాద్రి రొండ్ల రాజే శ్వరి రాజారెడ్డి కిరణ్ ఇప్పపెల్లి గణేష్ సామ మోహన్ రెడ్డి పూర్వ లక్ష్మారెడ్డి హనుమాన్ రాజేందర్ హోటల్ రంజిత్ కొత్తూరు చిన్న రాజారెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు










# చతుర్దశి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ...

**స్వామి వారికి పంచామృత అభిషేకం ముడుపు సమర్పణ...**
**ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ...**



జగిత్యాల జూన్ 28 (వుదయం ప్రతినిధి) భానువాసరే జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం చతుర్దశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మానుభవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానుకి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఆనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు ఆనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మేనేజింగ్ ట్రస్ట్రీ గట్టు రాజేందర్ సహాయ కోశాధికారి గోపి సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్ పెద్ది శ్రీనివాస్ యాంసాని శంకరయ్య తాటిపల్లి ప్రవీన్ కుమార్ మహేందర్ పూర్ణచంధర్ హరీష్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# అట్య పాత్య కార్యక్రమం ప్రారంభం...

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) : కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జగిత్యాల జిల్లా అట్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అట్య పాత్య అసోసియేషన్ టోర్నమెంట్ కం సెలక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ అట్య పాత్య అనే క్రీడ ద్వారా క్రీడాకారులను తయారు చేసి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని అప్పుడే ఆ క్రీడకు మంచి గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడాకారులకు ప్రభుత్వం ద్వారా పారితోసిఖాలు అందే అవకాశం ఉంటుందన్నారు ఈ ఆట్యా పాత్య క్రీడనే కాకుండా ఖోఖో కబడ్డీ వాలీబాల్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యే క్రీడాకారులకు తన వంతు పారితోషికంగా 2500 రూపాయలను అందజేస్తానని ప్రకటించారు కావున క్రీడాకారులు గెలుపోవటములను సహజంగా తీసుకొని ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న విజయాలు సాధిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కో అప్షన్ సభ్యులు బొద్దురి సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ రిజ్వాన్ పాషా అట్య పాత్య జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షులు జిందం లక్ష్మీనారాయణ పీఈటీలు గంగాధర్ లక్ష్మీనారాయణ రాజేష్ వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పిఈటిలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లిలో మున్సిపల్ అధికారుల పర్యటన

**వార్డు సమస్యల పరిష్కారానికి హామీ**



మెట్‌పల్లి జూన్ 28 (వుదయం ప్రతినిధి) మెట్‌పల్లి పట్టణంలోని 3వ వార్డులో ఆదివారం మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పర్యటించారు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ ఛైర్మన్ మైలారం లింబాద్రి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వార్డులో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యలు వాటి వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను 3 వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు సమస్య తీవ్రతను వివరించిన కౌన్సిలర్ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు దీనిపై మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించారు వార్డులోని డ్రైనేజీ సమస్యలను వేగంగా పరిష్కరిస్తామని మెరుగైన పారిశుద్ధ్య వాతావరణాన్ని కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్ వంగ వేణు బుర్ర మహేందర్ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ బత్తుల భరత్ సోమిడి ప్రశాంత్ అమ్ముల పవన్ ఆసత శివ ముత్తునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గోవిందుని గోశాల ప్రారంభం...

**- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు - కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత**





కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతిపురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోమాత కోసం రారాజు గంగాధరి భూమయ్య ఇతర భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన గోవిందుని గోశాలను ప్రారంభించెందుకు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఇందులో భాగంగా ముందుకు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గోవిందుని గోశాలను కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి ఆదివారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించి గోశాలలో గోమాతకు ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ స్థలాన్ని గతంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు వెంకటేశ్వర దేవాలయ జ్ఞాన మందిరం కోసం ఇవ్వడం జరిగిందని కోరుట్ల నియోజకవర్గంలో ఎదైనా అభివృద్ధి జరిగిందా అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు అలాగే పట్టణంలో గల అతిపురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గత ఏమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఉండి కూడా చేసింది ఏమి లేదన్నారు వర్షాలు కురస్తే ఆలయ ప్రాంగణం బురదమయమై భక్తులు నడవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్నీ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన జువ్వాడి నర్సింగరావు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి ఆలయ ప్రాంగణంలో సిసి ఏర్పాటు చేయండమే కాకుండా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాలైన హనుమాన్ దేవాలయం విస్వక్సేన ఆలయాల్లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అలాగే అయిలాపూర్ రోడ్డులో గల తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం కోసం 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయండి జరిగిందన్నారు అభివృద్ధి సంక్షేమం కోసం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు బాటలోనే ఆయన తనయులమైన మేము నడుస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్ తోట గంగాధర్ కో అప్షన్ సభ్యులు బొద్దురి సతీష్ కుమార్ నాయకులు అన్నం అనిల్ ఉప్పాల ప్రభాకర్ శీలం వేణుగోపాల్ రుద్ర శ్రీనివాస్ శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ పాలకవర్గ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమం...

**పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సరికెళ్ల**



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో (చుక్కల) కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ పాల్గొని ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు దేశ వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా వెంకటేష్ ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్**

మెట్ పల్లి జూన్ 28 (వుదయం విలేకరి) మెట్‌పల్లి పట్టణ 4వ వార్డులో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొని మున్సిపల్ చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి తల్లి దండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మెట్ పల్లి మున్సిపల్ చేర్మెన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ డాక్టర్ లు వార్డు కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటరు తన ఓటును తప్పక నమోదు చేసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) : కోరుట్ల పట్టణ 13వ వార్డులో ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని బిఎల్ఓ లు స్థానిక వార్డు ప్రజలతో కలిసి ఎస్ఐఆర్ ఫారల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు తన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయా లెవా పరిశీలించి అనంతరం ఎస్ఐఆర్ ఫారలను నింపి బిఎల్ఓ లకు అందజేశారు

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఉన్నాయా లేవా చూసుకొని తప్పకుండా ఎస్ఐఆర్ ఫారాలను నింపి బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు అలాగే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఎల్ఓ లు పగడ్బందీగా వ్యవహరించాలని సూచించారు కోరుట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క ఓటు కూడా అక్రమ తొలగింపు గురు కాకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ బూత్ లెవల్ ఇన్చార్జీ లు ఇతర శ్రేణులు నాయకులు పూర్తి బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కో ఆప్షన్ సభ్యులు బొద్దురి సతీష్ కుమార్ నాయకులు అన్నం అనిల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బిఎల్ఓ హిమగిరి బిఎల్ఏ రాజేష్ గణేష్ మహేందర్ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సర్..! అవగాహనలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్...

**ఫారాలు నింపడంలో ఓటర్లకు సాయం...**

జగిత్యాల జూన్ 28 (వుదయం ప్రతినిధి) ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడం ఓటర్లకు ఇబ్బంది కరంగా మారింది చాలా చోట్ల ఓటర్ల జాబితా సవరణ పై ప్రజలకు అవగాహన ఉండడం లేదు ఈ పరిస్థితుల్లో జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి లు వివిధ సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు క్యూఆర్ కోడ్ తో ముద్రితమైన ఈ ఫారంలో చిన్న తప్పు చేసినా ఓటు విషయంలో గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని ఆందోళన పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గం భాగం సంఖ్య క్రమ సంఖ్య బంధుత్వం తదితర వివరాలు ఎలా పొందుపర్చాలనేది వివరించారు 2002 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు తాజా ఓటర్లు జాబితా లో ఉన్న ఓటర్లకు ఒకే రకమైన ఫారం ఇస్తున్నారు ఇందులో వివరాలు వేర్వేరు గా నింపాల్సి ఉంటుంది ఎక్కువ మంది అవగాహన లేక పత్రాలను నింపడం లేదు చాలా మందికి ఎపిక్ నెంబర్ ఎలా తెలుసుకోవాలో తెలియడం లేదు అలాంటి వారికి ఆ ఫారాలు ఎలా నింపాలో అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వి ప్రకాష్ ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు



# నిండు జీవితానికి రెండు చుక్కలు...

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు దేశం నుండి పోయే వారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ ఆయుధ సంవత్సరాల లోపు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు ఆశ వర్కర్ ఆయాలు స్థానిక ప్రజలు చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# నిండు జీవితానికి రెండు



జగిత్యాల జూన్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులను పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం నుండి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు ఈరోజు జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలు ప్రతి ప్రాంతంలో పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినందున సోషల్ మీడియా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలియో బూత్‌లలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా అధికారులు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరే జయ గంగమల్లు ఏనుగుల లావణ్య రాజేందర్ కూతురు శేఖర్ కూతురు రాజేష్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ జైపాల్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్యులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం...



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ విశ్వక్సేన సహిత విఘ్న విమోచక ఆంజనేయస్వామి ప్రతిష్ఠాపన మహోత్సవం రెండవ రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది ఈ కార్యక్రమంలో నూతన విగ్రహములకు నవ కలశ నపనము జరిగింది ఈ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులైన సిహెచ్ విశ్వనాథ్ ఆచార్యుల వైదిక నిర్వహణలో పాంచరాత్ర ఆగమ పద్ధతిలో ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి ప్రతిష్ట కార్యక్రమంలో శిరిసిన హల్ నరసింహమూర్తి ద్రావిడ వేద ప్రబంధ పారాయణం చేయగా కలకుంట్ల నరసింహమూర్తి కలకుంట్ల నితిన్ ఆచార్యులు వైద గోవర్ధనాచార్యులు దామెర విష్ణువర్ధనాచార్యులు ఘన్మక్ల సంతోష్ ఆచార్యులు ఇందుర్తి మధుసూదనాచార్యులు ప్రధాన రిత్వికులుగా వ్యవహరిస్తున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు ఆదివారం సాయంకాలం శ్రీ విశ్వక్సేన సహిత విఘ్న విమోచక ఆంజనేయస్వామి నూతన విగ్రహములకు పల పుష్ప ధాన్య శయ్యాదివాసం ఉంటుందని ఈ యాగంలో భక్తులు ఎవరైనా ఉద్యోగ ప్రాప్తి కోసం శీఘ్ర వివాహం కోసం సత్సంతానం కావాలనుకునేవారు ఆలయంలో సంకల్పం చేసుకొని ఇట్టి ఆదివాస కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఆయన తెలియజేశారు




## నిండు జీవితానికి రెండు చుక్కలు

**– సర్పంచ్ మండవ జయమ్మ.**



చిలుకూరు, జూన్ 28: ( వుదయం ) మండలం లోని నారాయణపురం గ్రామ పల్లె దవఖానాలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ, ఉప సర్పంచ్ గంధ్ర లింగ స్వామి సంయుక్తంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.'గ్రామంలో ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా చుక్కలు వేయించుకోకుండా మిగలకూడదు. నేడు బూత్‌లో, రేపు ఎల్లుండి ఏ ఎన్ ఎమ్ ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తారు. 100% లక్ష్యాన్ని సాధిస్తాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఏ ఎన్ ఎమ్ నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు సుశీల, నాగమణి పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు. తల్లిదండ్రులకు పోలియోపై అవగాహన కల్పించారు. పల్లె దవఖానా ఆవరణలో ఏర్పాటు చేసిన బూత్‌కు ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలతో తరలివచ్చారు.

## మధిర స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు.



మధిర,జూన్ 28,వుదయం ప్రతినిధి: మధిర పట్టణంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు (పీవీ నరసింహారావు)105 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి,ఉపాధ్యాయులు పిల్లినరసింహారావు,ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ,పీవీ నరసింహారావు భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు.దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశ అభివృద్ధికి బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడిగాఆయననిలిచారన్నారు. బహుభాషా కోవిదుడిగా, గొప్ప మేధావిగా,నిరాడంబర వ్యక్తిత్వానికి ప్రతీకగా పీవీ నరసింహారావు భావితరాలకుఆదర్శమనిపేర్కొన్నారు.దేశాభివృద్ధి,పరిపాలనాసంస్కరణలు,విద్యా రంగ అభివృద్ధిలో ఆయనచేసినసేవలుచిరస్మరణీయమని,యువత పీవీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లపోతులప్రసాదరావు,చెరుకూరి కృష్ణారావు,జంగా శ్రీనివాస్ రెడ్డి, చల్ల సత్యనారాయణ, ఆదూర్ అబ్రహం, శీలంశ్రీనివాసరెడ్డి,జింకల కోటేశ్వరరావు, జింకల రాజేశ్వరి, బజాజ్ సాంబిరెడ్డి, యరమల కోటిరెడ్డి,అలా ప్రసాద్, మేడగోపీనాథ్,కొత్తూరునరసింహారావు,మేకల ఉపేంద్ర, వేమిరెడ్డి పిచ్చిరెడ్డి ఫైర్,దారా సుధాకర్, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా పోలియో చుక్కల పంపిణీ



చండూరు , జూన్ 28 (వుదయం): చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఐదేళ్లలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. వార్డులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, చిన్న పిల్లలకు చుక్కల మందు వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏడవ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వార్డులో ఐదేళ్లలోపు ఉన్న ప్రతి పిల్లాడికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పిల్లల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని గుర్తు చేస్తూ ఆమె వార్డులోని ప్రతి ఇంటికి స్వయంగా తిరిగి, పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మోగుదాల సత్తెమ్మ, నాయకులు ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ మాస రాజు, ఏఎన్ఎం సౌజన్య, ఆశా వర్కర్ జ్యోతి, చేనగాని కిరణ్, మోబిన్ పాషా, ఫిరోజ్, రఫీ, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపు కుట్రను అడ్డుకోవాలి



భద్రాచలం వుదయం ప్రతినిధి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమం పేరుతో బీజేపీ వ్యతిరేక ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి, ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజాస్వామ్యవాద శక్తి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం భద్రాచలంలోని స్థానిక చంద్రరావు భవనంలో సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాఖ కార్యదర్శుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా సాగితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా వ్యవహరించి ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ూ×= ప్రక్రియను ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా మైనారిటీలు, గిరిజనులు, దళితులు, క్రిస్టియన్ వర్గాలు, పేద ప్రజలు, కార్మిక వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ తరహా ప్రత్యేక ఓటరు జాబితా సవరణలు జరిగిన కొన్ని రాష్ట్రాల్లో లక్షలాది మంది పేర్లు జాబితాల నుంచి తొలగించబడినట్లు వచ్చిన నివేదికలను ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితులు తెలంగాణలో పునరావృతం కాకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు తొలగిపోవడం అంటే కేవలం ఓటు హక్కును కోల్పోవడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ భాగస్వామ్యాన్ని కోల్పోవడమేనని ఆయన అన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ప్రస్తుతం అత్యంత కీలకమైందని పేర్కొన్న ఆయన, ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలు పరిశీలించాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ూ×= ప్రక్రియ గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, అవసరమైన దరఖాస్తు ఫారాలను అందించి వాటిని ఎలా పూరించాలో వివరించాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. ప్రస్తుతం అమ్యూనిషన్ ఫారాల పంపిణీ ప్రారంభమైన నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, శాఖ కార్యదర్శులు, బూత్ ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓటర్లను వ్యక్తిగతంగా కలవాలని, వృద్ధులు, వికలాంగులు, నిరక్షరాస్యులు, గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక సహాయం అందించాలని ఆయన సూచించారు. 90 రోజుల పాటు కొనసాగే ఈ ూ×= ప్రక్రియలో ఒక్కరోజు కూడా నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించిన ఆయన, ప్రతి దశలో ఎన్నికల అధికారుల చర్యలను పరిశీలించాలని అన్నారు. ఎక్కడైనా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నం జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి అర్హుడైన ఓటరు హక్కును పరిరక్షించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ూ×= పేరుతో అంగన్‌వాడీ సిబ్బంది, ఎూలు, ఆశా వర్కర్లు, ఇతర స్కీమ్ వర్కర్లపై అదనపు పనిభారం మోపడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏజే రమేష్ తెలిపారు. ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సిబ్బందిపై మరిన్ని బాధ్యతలు మోపడం వల్ల వారి సాధారణ విధులు కూడా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వారికి తగిన సిబ్బంది, సౌకర్యాలు, సమయం కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన హక్కు అని, దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకూడదని ఆయన అన్నారు. ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో స్వయంగా పరిశీలించుకోవాలని, మార్పులు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు. సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు గ్రామం నుంచి పట్టణం వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రతి బూత్‌లో సమావేశాలు, ఇంటింటి ప్రచారం, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణలు నిర్వహించి ూ×= ప్రక్రియపై అవగాహన పెంచాలని తీర్మానించారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం అవసరమైతే చట్టబద్ధమైన పోరాటాలు కూడా నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, జీవనజ్యోతి, ఉస్తెల జ్యోతి, కొలగాని రమేష్, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, ఓటర్ల హక్కులను కాపాడేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు సాధ్యమవుతాయని, ప్రతి ఓటు విలువైనదనే సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి



భద్రాచలం వుదయం ప్రతినిధి దక్షిణ భారతదేశంలో ప్రముఖ వైష్ణవ పీఠాధిపతులలో ఒకరైన శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి విచ్చేసి, కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులచే ఆరాధించబడుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఆలయానికి చేరుకున్న జీయర్ స్వామికి దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదఘోషలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారిని ఆలయంలోకి ఆహ్వానించి ప్రత్యేక మర్యాదలతో స్వాగతించారు. అనంతరం గర్భగుడిలో కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి, సీతాదేవి, లక్ష్మణస్వామి వారి దివ్య మంగళ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశంలో ధర్మం పరిరక్షితమవ్వాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలని, ప్రపంచ వ్యాప్తంగా శాంతి నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు జీయర్ స్వామికి వేదాశీర్వచనం అందించగా, దేవస్థానం అధికారులు శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. జీయర్ స్వామి కూడా దేవస్థానం నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలను అభినందిస్తూ, భక్తులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ, భద్రాచలం కేవలం ఒక ఆలయం మాత్రమే కాదని, ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి, శ్రీరామ భక్తికి ప్రతీకగా నిలిచిన మహోన్నత దివ్యక్షేత్రమని పేర్కొన్నారు. భక్తులు శ్రీరాముని నామస్మరణను నిత్యం ఆచరిస్తూ ధర్మమార్గంలో నడవాలని సూచించారు. ఆధ్యాత్మికతే మానవ జీవితానికి నిజమైన వెలుగని, సమాజంలో ప్రేమ, కరుణ, సేవాభావం పెంపొందితేనే భారతీయ సంస్కృతి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. భద్రాచలం ఆలయ చరిత్ర, శ్రీరామదాసు సేవలు, ఈ క్షేత్ర వైభవం దేశవ్యాప్తంగా విశేష ఖ్యాతిని సంపాదించాయని ఆయన గుర్తు చేశారు. ప్రతి భక్తుడు జీవితంలో కనీసం ఒక్కసారైనా భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు. జీయర్ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా శ్రీరామ నామస్మరణ, వేదఘోషలు, గోవింద నామాలతో మారుమోగింది.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, వివిధ మఠాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జీయర్ స్వామి ఆశీస్సులు పొందారు. జీయర్ స్వామి భద్రాచలం పర్యటన భక్తుల్లో విశేష ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపడంతో పాటు శ్రీ సీతారామచంద్రస్వామి వారి క్షేత్ర మహిమను మరింతగా చాటిచెప్పిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. 29న భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి



భద్రాచలం వుదయం ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం పెంపొందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ప్రజలు తమకు సంబంధించిన భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూముల సర్వే, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ధరణి సంబంధిత అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ పథకాలు, విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, గిరిజన సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, అటవీ, పౌర సరఫరాలు తదితర శాఖలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. ప్రజలు అందజేసే ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం లభిస్తుందని, దీనివల్ల సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, వ్యవసాయం, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అటవీ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, నీటిపారుదల, ఉపాధి హామీ, సివిల్ సప్లైస్ తదితర అన్ని ప్రభుత్వ శాఖల డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.

ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రజల వినతులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ప్రజావాణికి హాజరయ్యే వారు తమ సమస్యకు సంబంధించిన ఆధార్ కార్డు, గుర్తింపు పత్రం, భూమి పత్రాలు, దరఖాస్తు ప్రతులు, సంబంధిత శాఖల నుంచి గతంలో పొందిన ఉత్తర్వులు లేదాఈ ఇతర ఆధార పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరాలతో దరఖాస్తు సమర్పిస్తే సమస్య పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు.

ప్రజల సమస్యలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా ఒకే వేదికపై స్వీకరించి, సంబంధిత శాఖల సమక్షంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తోందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, గిరిజనులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి వినతిపై ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి, శాఖల వారీగా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**29న భద్రాచలం ఐటిడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్**

**అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలి -- ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**సమస్యలపై లిఖితపూర్వక వినతులు సమర్పించాలని గిరిజనులకు విజ్ఞప్తి**



భద్రాచలం, జూన్ 28 (వుదయం ప్రతినిధి): గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు భద్రాచలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడీఏ) ఆధ్వర్యంలో గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటిడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి వినతిని నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులో పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఐటిడీఏ పరిధిలోని అన్ని శాఖల యూనిట్ అధికారులు, మండల స్థాయి అధికారులు, విభాగాధిపతులు మరియు సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 10.30 గంటలకు సమావేశ మందిరంలో హాజరుకావాలని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక వినతిపత్రాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలు తీసుకురావాలని కోరారు. భూ వివాదాలు, అటవీ హక్కులు, సాగుభూమి సమస్యలు, పోడు భూముల అంశాలు, గృహ నిర్మాణం, తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం, ఉపాధి, పెన్షన్లు, రేషన్ కార్డులు, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను దర్బార్‌లో నేరుగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి వినతిని పారదర్శకంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు అప్పగించి, సమస్యల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడడమే ఈ దర్బార్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజలకు ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఇటువంటి దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి వినతి



సూర్యాపేట జూన్ 28: వుదయం ప్రతినిధి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు నూతన అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల ఌ పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొప్పుల వేణారెడ్డి గారు వినతిపత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం.డి. ఫసియొద్దీన్ (ముక్రం) గారు, అరిద్నిక్ గ్రూప్ సీఈవో రాపోలు రాజేష్ రెడ్డి గారు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, హమాలీలు మరియు మార్కెట్‌కు వచ్చే ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై మంత్రి గారితో చర్చించారు. అలాగే, ఇదివరకే మంజూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి గౌరవ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఆహ్వానించారు.